# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





చిన్నశేష వాహనంపై

# మురళీకృష్ణుడు

## వైభవంగా కల్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు



చంద్రగిరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

చిన్నశేష వాహనంపై మురళీకృష్ణుడు అలంకరణలో విహరిస్తూ శ్రీనివాసుడు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం వేకువజామున ఆలయ అర్చకులు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. తదుపరి శ్రీవారి ఉత్సవమూర్తిని వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరించారు. రెండవ రోజున ఉదయం స్వామివారు మురళీకృష్ణుడు అలంకరణలో చిన్నశేష వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్బంగా కంకణ భట్టార్‌బాలాజీ రంగాచార్యులు వాహన విశిష్టతను విరిస్తూ చిన్నశేష వాహనం శ్రీవారి వ్యక్తరూపమైన పాంచభౌతిక ప్రకృతికి సంకేతం. చిన్నశేష వాహనం పంచభూతాత్మకమైన విశ్వానికి, అందులో నివశించే జీవునికి వరాలిస్తుంది. విశ్వం కనిపించే శ్రీవారి ప్రకృతి, విష్ణువు ఈ ప్రకృతికి ఆధారమై నడిపించే శక్తిగా వ్యవహరిస్తున్నారు. ఈ క్రమంలోనే విశ్వాన్ని రక్షించేందుకు తానొక్కడే చిన్నశేష వాహనంపై విహరిస్తారు. పంచశిరస్సుల చిన్నశేషుని దర్శనం మహాశ్రేయఃప్రదం. శేషవాహనోత్సవాన్ని దర్శిస్తే దుష్టశక్తుల వలన కలిగే దుష్ప్రబావాల నుండి భక్తులు కళ్యాణప్రదులై, సుఖశాంతులతో వర్థిల్లగలరని శాస్త్రాలు వివరిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్స్ మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ప్రధాన అర్చకులు పార్థసారిధి, అర్చకులు నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

సరస్వతీదేవి అలంకరణలో

## హంసవాహనంపై కల్యాణ వెంకన్న



ఆదివారం రాత్రి హంస వాహనంపై సరస్వతీదేవి అలంకరణలో హంస వాహనంపై విహరిస్తూ శ్రీ కల్యాణ వెంకన్న భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం రాత్రి 7 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తిని వివిధరకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి వీణాధారియైన సరస్వతీదేవీ అలంకరణలో హంస వాహనంపై అధిష్టింపజేశారు. ఈ వాహనసేవ ఔన్నత్యంపై కంకణ భట్టార్ బాలాజీ రంగాచార్యులు వివరిస్తూ "సర్వంహితి సరస్వతీదేవి అవతారంలో దాగివుందన్నారు. ఇహలోకంలో వున్నటువంటి అముష్మికమైన కోర్కెల నుంచి తప్పించి పరలోకాన వున్న పరమాత్మునిపై దృష్టి సారించడానికి వీలుగా పాలను, నీళ్ళను వేరుచేసి సేవించగల హంసను వాహనంగా చేసుకుని దేవదేవుడు భక్తులకు దర్శనమిస్తారని అన్నారు. బ్రహ్మోత్సవాలలో స్వామివారిని దర్శించుకోవడం ద్వారా ఈతి భాధలు తీరి సుఖశాంతులు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ మంత్రికి ఆహ్వానం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికలను ఆదివారం ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణకు అందించారు. ఈ సందర్బంగా మంత్రి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అంతేకాక ఇప్పటి వరకు చేపట్టిన కార్యక్రమాల్ని మంత్రి అడిగి తెలుసుకున్నారు.

## సూర్యప్రభపై కపిలేశ్వరస్వామి కటాక్షం

తిరుపతి, ఫిబ్రవరి 12ప్రభాతవార్త:



తిరుపతి కపిలేశ్వరస్వామి ఆలయంలో మొదలైన వార్షిక బ్రహ్మోత్సవాలలో ఆదివారం ఉదయం సూర్యప్రభవాహ నంపై స్వామివారు అధిరోహించి పురవీధు ల్లో ఊరేగారు. ఉదయం స్వామివారిని విశే షంగా అలంకరించి మంగళ వాయిద్యాల నడుమ శివోహం... నమఃశ్శివాయ అం టూ అర్చకులు, భక్తులు వాహనం ముందు నడిచారు. చీకటిని ఛేధించి లోకానికి వెలుగు ప్రసాదించేవాడు సూర్యుడు. భజనమండళ్ళ కోలాటలు, భజనలు కోలాహలంగా సాగాయి. ఆలయ ప్రధాన అర్చకుడు మణిస్వామి, కంకణభట్టార్ ఉదయస్వామి ,ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ పార్థసారధి, సూపరింటెండెంట్ భూపతి, ఆలయ ఇన్‌స్పెక్టర్లు బాలకృష్ణ, అధికారులు పాల్గొన్నారు. ఉదయం సోమస్కందమూర్తి, కామాక్షి అమ్మవారికి విశేషంగా స్నపనతిరుమంజనం వేదోక్తంగా జరిపించారు.

# ఉమ్మడి జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల టెన్షన్ !

## పట్టునిలుపుకునేందుకు అన్ని పార్టీల ప్రయత్నాలు -ఉపాధ్యాయవర్గం నుంచి టిడిపి అభ్యర్థి దూరమేనా!?

ప్రభాతవార్త–తిరుపతి:



మండలి ఎన్నికల్లో సత్తాచాటేందుకు అన్ని రాజకీయ పార్టీలు తమతమ అభ్యర్థుల గెలుపుకు ప్రయత్నాలు మొదలుపెడుతు న్నాయి. ప్రచార ఆర్భాటాలతో భారీ హోర్డింగ్‌లు ఉమ్మడి చిత్తూరు జిల్లావ్యాప్తంగా దర్శనమిస్తున్నాయి. రానున్న మార్చి నెలలో పలువురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగుస్తున్నందున ఖాళీ అవుతున్న పట్టభద్రుల నియోజకవర్గం, ఉపాధ్యాయ నియోజక వర్గాలతోబాటు స్థానికసంస్థల కోటాక్రింద ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. తూర్పునియోజకవర్గాలైన చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు సంబంధించి పట్టభద్రుల నియోజకవర్గాలకు అధికార వైసిపి, ప్రతిపక్ష తెలుగుదేశంతోబాటు కమ్యూనిస్ట్‌పార్టీల తరపున కూడా అభ్యర్థులు పోటీకి సిద్ధమయ్యారు. ఉపాధ్యాయ నియోజకవర్గాల తరపున కూడా అధికార వైసిపి బలపరిచే అభ్యర్థి ,వామపక్షాలు బలపరచనున్న అభ్యర్థులు ఉపాధ్యాయవర్గం నుంచి పోటీచేయనున్నారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి వైసిపి బలపరుస్తున్న పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి పోటీలో ఉండగా, ప్రతిపక్ష టిడిపి నుంచి ప్రకాశం జిల్లాకు చెందిన కంచర్ల శ్రీకాంత్, బిజెపి పట్టభద్రుల అభ్యర్థిగా దయాకర్‌రెడ్డి పేరుదాదాపు ఖరారైంది. ఇక చిత్తూరుజిల్లాలో స్థానిక సంస్థల కోటాలో దొరబాబు పదవీకాలం ముగుస్తోంది. స్థానిక సంస్థల కోటాక్రింద వైసిపికి పూర్తి బలం ఉంది. ఉమ్మడి చిత్తూరుజిల్లాలో 65మంది జడ్పీటిసీలు, 873మంది ఎంపి టిసిలు, 99మంది నగరపాలక కార్పొరేటర్లు, 173మంది మున్సిపల్ కౌన్సిలర్లు, 20మంది నగర పంచాయతి సభ్యులు ఉన్నారు. వీరంతా అత్యధికశాతం దాదాపు అధికార వైసిపికి చెందినవారే. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైసిపి సునాయాసంగా తమ అభ్యర్థులను గెలిపించుకునే అవకాశం ఉంది. అయితే ఈ పదవుల కోసం పలువురు వైసిపి నేతలు పోటీపడుతూ తమతమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఆ పార్టీ అధిష్టానం ఆశీస్సులు ఎవరికి లభిస్తాయో చూడాల్సిందే. ఇక ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి పోటీకి వైసిపి తరపున పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎస్‌టియు నుంచి బాబురెడ్డి పోటీచేస్తున్నట్లు జోరుగా ప్రచారం మొదలైంది. ఏదేమైనా దాదాపు ఎమ్మెల్సీ అభ్యర్థులు ఇప్పటికే ఖరారయ్యారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం ఈ మూడుజిల్లాలకు సంబంధించి యండపల్లి శ్రీనివాసులురెడ్డి పట్టభద్రుల తరపున ఎమ్మెల్సీగా ,ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి విఠపు బాలసుబ్రమణ్యం రెండవసారి కూడా కొనసాగుతున్నారు. రానున్న మండలి ఎన్నికల్లో వామపక్ష పార్టీల నుంచి మళ్ళీ ఈ ఇద్దరు పోటీచేసే అవకాశం లేకపోలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించి రానున్న మార్చి 13వతేదీ పోలింగ్ జరగనుండగా ఫలితాలు 16న వెలువడే వరకు అందరిలోనూ టెన్షన్ తప్పదు.

**రాష్ట్రంలో నాలుగుసంవత్సరాల తరువాత మార్చినెలలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుకు అటు అధికార వైసిపి, ఇటు ప్రతిపక్ష టిడిపి పార్టీల నేతలు మల్లగుల్లాలు పడుతున్నారు. ఏడాదిన్నర క్రిందట జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో అధికార వైసిపి అనూహ్యంగా అత్యధిక స్థానాలను కైవశం చేసుకున్న విషయం విదితమే. ఆ ఎన్నికల్లో సత్తాచాటామని ప్రక టించుకున్న వైసిపి నేతలు ఇప్పుడు జరగనున్న శాసనమండలి ఎన్నికలకు "సై"అంటూ సిద్ధమవుతు న్నారు. ఈ ఎన్నికలు పట్టభద్రుల నియోజకవర్గం, ఉపాధ్యాయ నియోజకవర్గంతో బాటు స్థానిక సంస్థల కోటాక్రింద ప్రజాప్రతి నిధులు అభ్యర్థులను 'ఓటు' ద్వారా ఎన్నుకోవాల్సి ఉంది. దీంతో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వైసిపి,టిడిపి పార్టీలతోబాటు బిజెపి, వామపక్షపార్టీల అభ్యర్థులు కూడా తమతమ అభ్యర్థులను పోటీకి నిలబెడుతోంది. ఇప్పటికే శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. మరోవైపు దాదాపు రెండు మూడు నెలల క్రిందటే అధికా ర వైసిపి, ప్రతిపక్ష టిడిపి,బిజెపి పార్టీలు పట్టభద్రుల నియోజకవర్గం తరపున పోటీచేయనున్న అభ్యర్థుల పేర్లను ఖరారుచేసింది. ఆయా అభ్యర్థుల తరపున ప్రచారం కూడా మొదలైంది.**

# నేటి నుంచి భక్తుల సేవలకు స్వస్తి



## ఉభయదారులు దేవస్థానమే

(ప్రభాతవార్త–శ్రీకాళహస్తి)

శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి అంటే మహాసంబరం. ఎన్నో మార్పులు, ఎన్నో సవరణలతో సాగుతుంటాయి. ఏ ఏడాదికాఏడాది కొత్తదనం సంతరించుకుంటుంది. పదమూడు రోజుల పాటు ప్రతి రోజూ ఉదయం సాయంత్రం పట్టణంలో పంచమూర్తుల ప్రదర్శనలు, పట్టణాన్ని శోభాయమానంగా అలంకరిటం. స్వామి అమ్మవార్లతో పాటు పరివార దేవతలు పట్టణంలో ఉత్సవానికి వచ్చేట ప్పుడు ముందుగా రోడ్లను శుభ్రం చేయటం నీటిని చల్లటంలాంటి కార్యక్ర మాలు చేపడతారు. అయితే శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలోని మూలవిరాట్టుల సేవ కన్నా ఉత్సవాలకే ప్రాధాన్యత అని చెప్ప వచ్చు. ఈనేపధ్యంలో సోమవారం నుంచి ఆలయంలో నిర్వహించే రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, పాలాభిషేకం, పచ్చకర్పూరాభిషేకంలకు భక్తుల భాగస్వామ్యానికి స్వస్తి చెబుతారు. ఈ సేవల్ని ఆలయమే నిర్వహిస్తోంది. సాధారణంగా బ్రహ్మోత్సవాల్లో రెండు వేళల్లో స్వామి అమ్మవార్లు పుర ప్రదర్శనకు వస్తారు. ఈ సమయాల్లో భక్తుల సేవల్ని అనుమతిస్తే సమయపాలన సాధ్యపడదు. కాబట్టి భక్తుల ఆర్జిత సేవల్ని రద్దు చేయటం ఆనవాయితి. ఈ నేపధ్యంలోనే సోమవారం నుంచి భక్తుల సేవల్ని రద్దు చేసినట్లు కార్యనిర్వహణాధికారి వికె సాగర్‌బాబు ఆదివారం వివరించారు. ఈ అసౌకర్యాన్ని భక్తులు గుర్తించి సహకరించాలని కోరారు.

**సర్పదోషనివారణ పూజలు యథాతథం:-**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఆర్జిత సేవల్ని రద్దు చేయటం ఆనవాయితి. కాని భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే రాహు–కేతు దోష నివారణ పూజలు మాత్రం యథాతథంగా కొనసాగుతాయని ఇఓ వి కె సాగర్‌బాబు వివరించారు. ఈ పూజలు ఉదయం 7 గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు నిర్ణీత సమయాల్లో నిర్వహించబడుతోంది. సర ్పదోష నివారణ పూజలు జరుపుకునే భక్తులు గుర్తించాలని కోరారు.

## ఎమ్మెల్యే ఆనంకు షాక్ ఇచ్చిన చైర్‌పర్సన్ భానుప్రియ



## ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



2,3లో

### ఉష్ణోగ్రతలు

12/2/2023



- తిరుపతి 34 డిగ్రీలు
- చిత్తూరు 34 డిగ్రీలు
- మదనపల్లి 27 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 34 డిగ్రీలు
- వెంకటగిరి 34 డిగ్రీలు
- గూడూరు 34 డిగ్రీలు

### బంగారం ధరలు

12/2/2023



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 5,340

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,825

### కోడిగ్రుడ్ల ధరలు

12/2/2023



కోడిగ్రుడ్డు :రూ.5.00

1 డజను: రూ.60.00

## కొండపై ఆర్టీసి బస్సుల రూటే వేరు!

### బస్టాండ్‌కు దూరంలోనే ఆగిపోతున్న బస్సులు



తిరుమల, ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:

సాధారణంగా తిరుమలకు వచ్చే ఆర్టీసి బస్సులు భక్తులను గుడికి దగ్గరగా తీసుకెళతాయనే ప్రచారం జరుగుతుంది. ఇదే నమ్మకంతో భక్తులు అధికశాతంమంది తిరుపతి నుంచి తిరుమలకు ఆర్టీసి బస్సుల్లోనే ప్రయాణిస్తుంటారు. అయితే తిరుమలకొండపైకి రాంభగీచా బస్టాండు (పిఎసి 3వరకు)వచ్చే బస్సులు బస్టాండు వరకు చేరుకోక ముందుగానే స్కౌట్ భవనంవద్దనే ఆపివేస్తున్నారు. దీంతో భక్తులు బయటిప్రాంతాల వాళ్ళు అక్కడ నుంచి ఎటు వెళ్ళాలనే దిక్కుతోచని స్థితిలో బరువైన లగేజీ బ్యాగ్‌లతో దిక్కులు చూస్తుంటారు. ఈ సమస్య ప్రతిరోజూ ఆర్టీసి బస్సుల డ్రైవర్ల వ్యవహారం కారణంగా భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. తిరుపతిలో రైల్వేస్టేషన్, ఆర్టీసి బస్టాండు, అలిపిరి లింకుబస్టాండు, ఆర్టీసి మెయిన్ బస్టాండు నుంచి తిరుమలకు ప్రతి నిమిషానికి ఒకబస్సు బయలుదేరుతాయి. ఈ బస్సుల్లో తిరుమల, పుత్తూరు, కుప్పం, పుంగనూరు, గూడూరు, చిత్తూరు ,పలమనేరు డిపోలకు చెందిన ఆర్టీసి బస్సులు బాలాజీ బస్టాండ్‌కు చేరుతాయి. మిగిలిన తిరుపతి, అలిపిరి, మంగళం డిపో బస్సులతో బాటు ఎలక్ట్రిక్ బస్సులు అన్నీ అధికశాతం రాంభగీచా బస్టాండ్‌వరకు నడుస్తుంటాయి. ఉదయం నుంచి రాత్రి వరకు బస్సులు బస్టాండ్ వరకు చేరుకుని భక్తులను, ప్రయాణీకులను, టిటిడి ఉద్యోగులను చేరవేయడం, ఎక్కించుకుని తీసుకెళ్ళడం జరుగుతుంది. అయితే రోజురోజుకూ రాంభగీచా బస్టాండ్‌లో బస్సుల రద్దీ పెరిగిపోతుండటంతో పదిబస్సులు పైగా నిలిస్తే ఆ తరువాత వచ్చిన బస్సులన్నీ బస్టాండ్‌కు ముందే రోడ్డుపై నిలిపివేస్తున్నారు. దీంతో భక్తులు కూడా బస్సు ఎక్కడ ఆగితే అక్కడ దిగిపోవాలనిడ్రైవర్లు చెబుతున్నారు. దీంతో బరువైన లగేజీలు మోసుకుంటూ బస్టాండ్‌కు రాకముందే బస్సుల్లోంచి భక్తులు దిగాల్సి వస్తుండటంతో కొంతదూరం వరకు ఎటు వెళ్ళాలనేది తెలియక తికమక పడుతున్నారు. ఈ సమస్య రోజూ ఎదరవుతోంది. ముఖ్యంగా మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు మరీ ఇబ్బంది పడుతున్నట్లు చెబుతున్నారు. ఇకనైనా భక్తుల చిన్నపాటి ఇబ్బందులును గుర్తించి బస్సులన్నీ బస్టాండ్‌వరకు వచ్చి భక్తులను క్రిందకు దించడం మంచిదని అభిప్రాయపడుతున్నారు. ఆర్టీసి అధికారులు ఆ దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

## రంకెలేసిన కొడెగిత్తలు ....పౌరుషంతో బరిలోకి యువకులు

### జనసంద్రంగా మారిన కొనంగిపల్లె

వెదురుకుప్పం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :





కొనంగిపల్లె ఆదివారం కొడెగిత్తలు అల్లి వద్ద కాలు దువ్వడంతో.... యువకులు రెట్టించిన ఉత్సహంతో చెక్క పట్టీల కోసం పౌరుషంతో బరిలోకి దిగి పోటా పోటీగా కుస్తీ పడటంతో జల్లి కట్టు సంబరాలు ప్రారంభమైన్నాయి. మండలంలోని పచ్చికాపల్లం పంచాయితీ పరిధిలోని కొనంగిపల్లెలో పశువుల పండగ నిర్వహించారు. యువకులు గ్రామంలో రంగు పేపర్ల, మామిడి తోరణాలతో ప్రత్యేక అలంకరించి పశువుల పండుగకు అందగా ముస్తాబు చేశారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి రైతులు తమ కొడెగిత్తలకు కొమ్ములు చెక్కి రంగులు వేసి ఇష్టమైన దేవుళ్ళు, సినిమా హీరోల ఫోటోలు ఉన్న చెక్క పట్టీలతో అలంకరించి బరిలోకి దించారు. రైతులు జన సంద్రంగా మారి పెద్ద సంఖ్యలో జనం చేరుకోవడంతో మిద్దెలు, వీధులు జన సంద్రంగా మారిపోయాయి. అలంకరించి గిత్తలను దప్పుల దరువులు మధ్య అల్లె వద్ద వదలడంతో యువకులు రెట్టించిన ఉత్సహంతో బరిలోకి దిగి చెక్క పట్టీల కోసం గిత్తలతో కుస్తీకి దిగడంతో ఈలలు, కేరితల నడుమ నువ్వ ... నేన అంటూ పోటా పోటీగా పోరు జరిగింది. కొన్ని గిత్తలు దొరికిపోవడంతో యువకులు చెక్క పట్టీలను చేజిక్కించుకుని విజయదరహాసంతో కేరితలు కొట్టారు. మరీ కొన్ని గిత్తలు జనంను చీల్చుకుంటూ యువకులను నిరాశ పర్చుతూ పరుగులు పెట్టాయి .... పోటా పోటీగా సాగిన గిత్తల పోరులో కొన్ని సార్లు గిత్తలదే పై చేయికాగా ... కొన్ని సార్లు యువకులదే పై చేయిగా మారింది. దుమ్ము రేపుతూ గిత్తలు చేసిన సందడిని మిద్దేల పై నుంచి వీక్షించిన చూపరులకు కనులవిందు చేసింది. కొనంగిపల్లెలో సంబరాలు అంబరాన్ని తాకాయి. చెదురు మదురు సంఘటలు మినహా అద్యంతం పోటీలు రసవత్తంగా మారాయి. ప్రశాంత వాతావరణంలో పండుగా నిర్వహించుకున్నారు. చుట్టపక్కల మండలాల నుంచి జనం తరలివచ్చారు.

## ఆరణిపై పోటీ చేసి గెలిచే సత్తా వుందా!

### - ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులుకు సింగిల్‌విండో ఛైర్మన్ శివకుమార్ సవాల్



చిత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుపై 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే సత్తా తెలుగుదేశం నాయకులకు వుందా! అని యాదమరి సింగిల్‌విండో ఛైర్మన్ శివకుమార్ ఛాలెంజ్ విసిరారు. జిల్లా వైకాపా పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చిత్తూరు పర్యటనలో నారా లోకేష్, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు భూకబ్జాలపై చేసిన ఆరోపణలపై మాట మార్చారన్నారు. ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలపై కాణిపాకం ఆలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా! అన్న సవాల్‌కు దేశం నాయకుల నుండి ఎలాంటి స్పందన లేదన్నారు. చిత్తూరులో నారా లోకేష్ పర్యటనలో ఎంత మంది ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకొని ప్రభుత్వానికి విన్నవించారని ఆయన నిలదీశారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చిత్తూరు విజయ డైరీని పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు చక్కెర ఫ్యాక్టరీ కార్మికులకు 31 కోట్ల రూపాయాల బకాయిలు ఇప్పించడానికి కృషి చేశారన్నారు. చిత్తూరు నగరంలో గంగినేని చెరువు, గాంధీ కూడలిని సందరీకరణకు చర్యలు తీసుకొన్నామన్నారు. చిత్తూరులో మట్టి రోడ్లను తారు రోడ్లుగా మార్చడం జరిగిందని, బైపాస్ రోడ్డుకు కొత్తగా వేయనున్నామన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే సికె బాబుతో లోపాయికారి ఒప్పందం చేసుకొని ఆరణి శ్రీనివాసులను ఓడించడానికి ప్రయత్నించారని ఆరోపించారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు కృష్ణారెడ్డి, రమణ, రామ్‌గణేష్, దాడి మున్నా తదితరులు పాల్గొన్నారు.

## కుష్ఠువ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగివుండాలి



తవణంపల్లె, పిబ్రవరి 13 ప్రభాతవార్త:

కుష్టువ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి వుండాలని జిల్లా కుష్టు నివారణాధికారి డాక్టర్ రవిరాజ్ అన్నారు. సోమవారం స్పర్శ కుష్టువ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా స్థానిక పీహెచ్‌సీలో కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాది పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండాలని తెలిపారు. ఇందులో భాగంగా కుష్టువ్యాది అంటువ్యాది కాదు, స్పర్శలేని మచ్చలా కుష్టువ్యాది కావచ్చు, రాగి రంగులు మచ్చలు-కుష్టువ్యాధి కావచ్చునని తెలిపారు. కుష్టువ్యాధిని తొలిదశలోనే గురిస్తే వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చునని తెలిపారు. ఈసందర్భంగా మండలంలోని కుష్టు వ్యాధిగ్రస్తులకు దాతలు అరగొండ రాజేశ్వరమ్మ, ద్వారకాపురం మోహన్‌రెడ్డి అందించిన దుప్పట్లు, చీరలు, పంచెలు, ఎంసీఆర్ చెప్పులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ దాత్రేయ చౌదరి, పీహెచ్‌ఎన్ భారతి, డీపీఎంఓలు మణి, దయానందం, రాముడు, ఏపీఎంఓ దేవన్, హెల్త్ సూపర్‌వైజర్లు రాజశేఖర్, సుబ్రమణ్యంరెడ్డి, ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గళంను మండలికి పంపుదాం

### - జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు



చిత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

తూర్పు రాయలసీమ నియోజకవర్గ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి ప్రశ్నించే గళం కలిగే వారని సమస్యల పరిష్కారం కోసం ఆయన గెలుపు బాధ్యతను ప్రతి ఒక్కరు తీసుకోవాలని జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు అన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ఎస్సీ, ఎస్టీ, బిసీ, మైనార్టీ, మహిళా శిశు సంక్షేమ శాఖల కార్యాలయాల్లో సోమవారం బిజెపి నాయకులు తమ అభ్యర్థి విజయం కోసం ప్రచారం చేశారు. నిరుద్యోగులకు గత ప్రభుత్వాలు మోసం చేశాయని తమ అభ్యర్థి ఇప్పటికే పలు ఉద్యమాలకు నాయకత్వం వహించి నిరుద్యోగులకు న్యాయం జరిగేలా పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సి.బాబు, గురుగణేష్, ఎంజి రామభద్ర, గోకుల్‌మాధవ్, శేషాద్రికుమార్, షణ్ముగం తదితరులు పాల్గొన్నారు.

## 19న జడ్పీ సర్వసభ్య సమావేశం

చిత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు అధ్యక్షతన ఈ నెల 19వ తేదీ జడ్పీ సమావేశభవనంలో జరుగనుందని జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో వుండటంతో ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శక సూచనల మేరకు సమావేశం జరుగుతుందని సిఇఓ తెలిపారు. ఈ సమావేశానికి సభ్యులందరు హాజరు కావాలని ఆయన కోరారు.

## జగనాసుర రక్తచరిత్ర పుస్తకం ఆవిష్కరణ



చిత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలతలు జగనాసుర రక్తచరిత్ర పుస్తకంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలతలు మాట్లాడుతూ కుటుంబ పెద్దనే స్వార్థ రాజకీయాల కోసం బలి తీసుకొన్న చరిత్ర సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిదని ఆరోపించారు. రాష్ట్రంలో వైకాపా అధికారం చేపట్టినప్పటి నుండి అరాచకం పెరిగిందని ఉదాహరణలతో వివరించారు. సిఎం వైఎస్ జగన్‌ను సత్వరం ఇంటికి పంపడానికి రాష్ట్ర ప్రజానీకం సిద్ధంగా వుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో వృద్ధురాలు మృతి



బంగారుపాళ్యం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త:

చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి కెజి సత్రం వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. చిత్తూరు నగరం ఇరువారంకు చెందిన రాజమ్మ(78) తన కుటుంబ సభ్యులతో ద్విచక్రవాహనంపై బంగారుపాళ్యంకు బయలుదేరింది. కెజి సత్రం వద్ద ద్విచక్రవాహనంకు పెట్రోల్ పట్టించుకోవడానికి రోడ్డు దాటుతుండగా పలమనేరు నుండి చిత్తూరు వైపు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనం వెనుకవైపు కూర్చొన్న రాజమ్మ తీవ్రంగా గాయపడింది. చికిత్స నిమిత్తం ఆమెను బంగారుపాళ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్య సేవలు అందించడానికి తిరుపతికి తరలిస్తుండగా ఆమె మార్గమధ్యలో మృతి చెందింది. ఈ మేరకు బంగారుపాళ్యం ఇన్స్‌పెక్టర్ నరసింహారెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వేర్వేరు ప్రాంతాలలో పట్టణానికి చెందిన ముగ్గురు మృతి

పుంగనూరు,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ముగ్గురు వ్యక్తులు సోమవారం మృతిచెందడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు. పట్టణంతో పాటూ పలుగ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు ఆరుదశాబ్దాలుగా టైపింగ్ రంగంలో శిక్షణ ఇచ్చిన పాండు విఠల్‌రావు సోమవారం ఉదయం మృతిచెందారు. కాగా ఆర్యవైశ్యవీధికి చెందిన యువ వ్యాపారస్తుడు వేమల నాగనర్సింహులు గుండెపోటుకు గురికాగా అత్యవసర చికిత్స పొందుతూ మరణించారు. ఇదే క్రమంలో ప్రభుత్వ వైద్యశాలకు చెందిన జూనియర్ అసిస్టెంటు మదన్‌మోహన్‌రాజు గతంలో విధులలో ఉండగానే కిందపడి తలకు గాయం కాగా బెంగళూరులో చికిత్స పొందుతూ ఉదయం మరణించారు. వీరి మృతిపట్ల నాయకులు కొండవీటినాగభూషణం, వెంకటరెడ్డియాదవ్,మున్సిపల్ ఛైర్మన్ అలీంబాషా,ఏఎంసి ఛైర్మన్ నాగరాజరెడ్డి,ప్రభుత్వవైద్యశాల కమిటీ ఛైర్మన్ డాక్టర్ శరణ్‌కుమార్‌లతో పాటూ పలువురు సంతాపం తెలిపారు.

## వివేకానందరెడ్డి హత్యకేసు సూత్రధారులను శిక్షించాలి

### - మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

### -తెదేపా నేతలచే జగనాసుర రక్తచరిత్ర పుస్తకాల ఆవిష్కరణ



కుప్పం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

కడప మాజీ ఎం.పి., సిఎం జగన్‌రెడ్డి సొంత బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సిబిఐ అసలైన సూత్రధారులను శిక్షించాలని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పరిశీలకుడు గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. వివేకా హత్య కేసులో సిఎం జగన్‌రెడ్డి ప్రమేయం ఉందని ఆరోపించారు.మూడన్నర ఏళ్ల పాలనలో వివేకా హత్య కేసు ఎందుకు ముందుకు సాగలేదని ప్రశ్నించారు. వైఎస్ సునీతారెడ్డికి ఎపి సిఎం,అధికారులపై నమ్మకం లేకుండా తన తండ్రి వివేకానంద హత్య కేసు తెలంగాణా సిబిఐకు బదిలీ చేయాలని కోరిన అనంతరం కేసు పురోగతి సాధిస్తోందన్నారు. ఎంపి అవినాష్‌రెడ్డి వివేకాన ందరెడ్డి హత్య జరిగిన రోజు పదేపదే సిఎం జగన్‌రెడ్డి, ఆయన సతీమణి భారతిరెడ్డి పిఎలకు ఫోన్లు చేసిన విషయం సిబిఐ విచారణలో తేలిందన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకుని వివేకానంద హత్యను గుండెపోటుగా చిత్రీకరించింది ఎవరో ప్రజలకు తెలుసన్నారు. జగనాసుర రక్తచరిత్ర పుస్తకంలో వివేకానందరెడ్డి హత్య తీరుపై అన్ని విషయాలు ప్రచురించడం జరిగిందన్నారు. గత ంలో సిఎం జగన్‌రెడ్డి కోడికత్తి డ్రామా ఆడారన్నారు. సైకో ప్రభుత్వానికి ప్రజలు ఉద్వాసన పలకడం ఖాయమన్నారు. యువనేత నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా ఆయన ప్రచార వాహనాలు సీజ్ చేయడం, పాదయాత్రను చిత్రీకరించడం దారుణమన్నారు. అంతకుముందు జగనాసుర రక్తచరిత్ర పుస్తకాన్ని దేశం నేతలు ఆవిష్కరించారు. సమావేశంలో రాష్ట్ర నేత గోపీనాథ్, నేతలు సాంబశివం, సతే ్యంద్రశేఖర్, శాంతారాం , మణి, బాబునాయుడు, ప్రతాప్, ఎవి రవి, సంతోష్, చలపతి, మహేంద్ర, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## జడ్పీఛైర్మన్‌చే శ్రీవీరాంజనేయస్వామికి పట్టువస్త్రాల సమర్పణ



వి.కోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

వి.కోట పట్టణంలో వెలసిన శ్రీ వీరాంజనేయస్వామి పుష్పపల్లకి సందర్భంగా సోమవారం జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. స్థానిక శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద నుంచి జడ్పీఛైర్మన్ దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలను ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో సమర్పించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్లు దవనం భక్త,గోపిరెడ్డి, ఎపిఆర్‌డిసి డైరెక్టర్ బాలగురునాథ్, సర్పంచ్ పిఎన్ లక్ష్మి, ఎఎంసి వైస్ ఛైర్మన్ ఆంజనేయులు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్.. లయన్స్‌క్లబ్‌చే బియ్యం బస్తాల వితరణ




కుప్పంరూరల్, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

గుడుపల్లె మండలం మల్లప్ప కొండపై వెలసిన శ్రీ మల్లేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా అన్నదానం జరిపేందుకు కుప్పం బిసిఎన్ చారిటబుల్ ట్రస్ట్, లయన్స్‌క్లబ్‌ల అధ్వర్యంలో సుమారు 30వేల విలువ చేసే బియ్యం బస్తాలను వితరణగా అందించారు. ఈ బియ్యం బస్తాలను సోమవారం ఆలయ నిర్వాహకులకు తమవంతు సాయంగా అందించినట్లు కుప్పం ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ఛైర్మన్ డా॥ సునీల్‌రాజ్, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డా॥ మహేష్ తెలిపారు. భక్తులకు తమవంతు సాయంగా అన్నదానం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కార్యదర్శి సోమశేఖర్, కోశాధికారి సెంధిల్‌కుమార్, క్లబ్ అడ్మినిస్ట్రేటర్ పిజి సెల్వం, డైరెక్టర్లు శివ, సుబ్రమణ్యం, నాగరాజు, లక్ష్మీనారాయణ, సభ్యులు నాగరాజు, శివ పాల్గొన్నారు.

## ఉన్నతపాఠశాలలో మంచినీటి కొళాయిలు ధ్వంసం



చౌడేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

స్థానిక ఉన్నతపాఠశాలలో గుర్తు తెలియని ఆకతాయిలు మంచినీటి కొళాయిలను ధ్వంసం చేసారు. పాఠశాల ఆవరణంలో ప్రతిరోజూ మద్యం సేవించి అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు వెంకటశివయ్య తెలిపారు. ఈమేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు. కాగా ఉన్నతపాఠశాలకు వాచ్‌మెన్ లేకపోవడం గమనార్హం.

## దాదేపల్లి నూరుల్లాకు డాక్టరేట్



చౌడేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

మండలంలోని దుర్గసముద్రం పంచాయతీ దాదేపల్లికి చెందిన షేక్ నూరుల్లాకు మద్రాస్ విశ్వవిద్యాలయం డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. రఫీ, గుల్జార్‌భీల కుమారుడైన నూరుల్లా చెన్నైలోని మద్రాస్ విశ్వవిద్యాలయంలో ఉర్దూ విభాగం నందు పిహెచ్‌డి డిగ్రీ పొందాడు. థీసీస్ అరబిక్, ఫర్షియన్ అండ్ ఉర్దూ డిపార్ట్‌మెంట్ ప్రొఫసర్ ఖాజీహబీబ్ అహమ్మద్ పర్యవేక్షణలో నూరుల్లా పూర్తి చేసారు. దీంతో ఆయన్ను డాక్టరేట్ వరించింది. పల్లె నుంచి డాక్టరేట్ పొందని యువకుడిని అందరూ అభినందిస్తున్నారు.



## అల్లుడి చేతిలో గాయపడ్డ మేనమామ

చౌడేపల్లి, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

అల్లుడి చేతిలో మేనమామ గాయపడ్డ సంఘటన చౌడేపల్లిలో చోటు చేసుకొంది. బాధితుని కథనం మేరకు...మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల కృష్ణప్పను అదే గ్రామానికి చెందిన అతని మేనల్లుడు రెడ్డిమోహన్ పాతకక్షలతో దాడి చేసి గాయపరచాడనీ, ఈ మేరకు స్థానిక పోలీసులను ఆశ్రయించినట్లు బాధితుడు తెలిపాడు.

## వాహనాల వేలంతో రూ.5.55లక్షల ఆదాయం

### ఎస్ఇబి సిఐ సీతారామిరెడ్డి

పుంగనూరు,ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :

పుంగనూరు ఎస్ఇబి పరిధిలో అక్రమమద్యం రవాణా సంబంధించి సీజ్‌చేసిన 39వాహనాలను సోమవారం ఉదయం వేలం నిర్వహించారు. ఈవాహనాల వేలంద్వారా జిఎస్‌టితో కలిపి రూ.5.55లక్షలు ఆదాయం లభించినట్లు ఆయన వివరించారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన స్వరూపా రాణి

బాలాయపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:



మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా స్వరూపారాణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కోట ఈవోపీఆర్‌డీగా బాధ్యతలు నిర్వహిస్తుండగా ఇక్కడకు బదిలీ చేశారు. ఎంపీపీ భాస్కర్‌రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిశారు. మండలంలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానన్నారు. పలువురు సిబ్బంది కలిసి ఆమెను అభినందించారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంఇఓ

దొరవారిసత్రం, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త



దొరవారిసత్రం మండలం చందనముడి ప్రాథమికోన్నత పాఠశాలను సోమవారం ఎంఇఓ దారా మస్తానయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో పలు భవనాలను, రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అనంతరం జగనన్న గోరుముద్ద పథకాన్ని దగ్గరుండి పరిశీలించారు. ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలిచ్చారు.

## తిరుమలకు పాదయాత్రగా ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ భక్త బృందం



బాలాయపల్లి, ఫిబ్రవరి 13, ప్రభాతవార్త:

ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్ భక్త బృందం వారు తిరుమలకు పాదయాత్రగా బయలుదేరి బాలాయపల్లికి చేరుకున్నారు. జగద్గురు ఆదిశంకరాచార్యులు కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నడిచిన పుణ్యభూమిలో మేము నడిస్తే పుణ్యం కలుగుతుందని తిరుమలకు పాదయాత్ర చేస్తున్నామని భక్తులు తెలిపారు. మూల్యం మధుసూధన్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు పాదయాత్ర భక్తులు తెలిపారు.

## వన్‌టైమ్ సెటిల్‌మెంట్లను సద్వినియోగం చేసుకోండి

కోట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

దొరవారిసత్రం కెనరా బ్యాంకులో మొండి బకాయిలు ఉన్న ఖాతాదారులు వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌ను సద్వినియోగం చేసుకోవాలని సోమవారం బ్రాంచి మేనేజర్ సుబ్బారావు కోరారు. బ్యాంకు మేనేజర్ సుబ్బారావు మాట్లాడుతూ పలు కారణాలతో రుణాలను సక్రమంగా చెల్లించని మొండి బకాయిదారులకు బ్యాంకులు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ద్వారా రుణాలు మాఫీ చేస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా ఎన్‌సిఆర్ జన్మదిన వేడుకలు



నాయుడుపేట, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

నాయుడుపేట ఏఎంసీ మాజీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి (ఎన్‌సీఆర్) జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. నెల్లూరులోని తేజస్విని హోటల్‌లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య విచ్చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాగిరెడ్డి జన్మదిన వేడుకల్లో నాయుడుపేట ఏఎంసీ ఛైర్మన్ తంబిరెడ్డిరెడ్డి జనార్ధన్‌రెడ్డి, టిఎంఆర్ గ్రూప్స్ అధినేత తంబిరెడ్డి మోహన్‌రెడ్డి, నాయుడుపేట మండల సచివాలయ కన్వీనర్ ఒట్టూరు కిషోర్‌యాదవ్, నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ దువ్వూరు లక్ష్మీనారాయణరెడ్డి, తిమ్మాజికండ్రిగ సర్పంచ్ ఎన్.ప్రకాష్, పలువురు వైసీపీ నేతలు పాల్గొని ఎన్‌సీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మోటార్‌సైకిల్ చోరీ నిందితుని పట్టివేత

తడ, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త

తడలో ఆదివారం జరిగిన మోటార్‌సైకిల్ చోరీ కేసుకు సంబంధించి నిందితుని పట్టుకొని అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. తమిళనాడుకు చెందిన ఆరంబాకం సమీపంలోని తోకమూరు గ్రామ నివాసి టి.కలయ్‌కన్నన్‌ను తడకు సమీపంలోని శ్రీసిటీ జీరోపాయింట్ వద్ద పట్టుకున్నట్లు ఎస్ఐ జె.పి.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని పొన్నపాడుకు చెందిన పిల్లి శంకరయ్య మోటార్‌సైకిల్ చోరీకి గురైనట్లు పోలీసులకు ఫిర్యాదు అందడంతో నిందితుని కాపుకాచి పట్టుకున్నారు.

# ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

నగరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు రూ.26 వేలు ఇవ్వాలని ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సుహాసిని, శాంతి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్యలు డిమాండ్ చేశారు. ఆదివారం ఆశ వర్కర్స్ యూనియన్ చిత్తూరు జిల్లా 4వ మహాసభలు నగరిలోని రాఘవేంద్ర కల్యాణ మండపంలో ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు చందామరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ గ్రామం నిరంతరం గ్రామస్థాయిలో ప్రజలు అనారోగ్యాలకు గురి కాకుండా చైతన్య పరస్తూ నవజాతి శిశువు గర్భవతులు పట్టణంలో కాపాడడంలో కీలకపాత్ర



పోషిస్తున్నారని, ప్రభుత్వాలు మాత్రం ఆశ కార్యకర్తల సమస్యలు పట్టించుకోవడంలో విఫలంచెందుతున్నారు. ఆశ కార్యకర్తలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యకర్తలకు వారంతపు సెలవులు కానీ ప్రసూతి సెలవులు ఇవ్వడం లేదని, 24 గంటల్లో కుటుంబాన్ని వదిలి గ్రామాల పైన ప్రజల కోసం పని చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ఆశలను ఏఎన్ఎంగా గుర్తించాలని, ప్రభుత్వం వెంటనే జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ బడ్జెట్ సమావేశంలో ఆశ కార్యకర్తలకు జీతాలు పెంచాలని లేని పక్షంలో ఛలో విజయవాడకు పిలుపునిస్తామన్నారు. సమావేశంలో ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు సుజాత, జిల్లా కార్యదర్శులు సలీనా, చందామరై, ఏఐటీయూసీ జిల్లా నాయకులు వేలం బాషా, చంద్రబాబు, మోహన్, పరిమళ, నవోమి, నాయకులు గీత, మాధవి, ఉష, షీబా, మాధవి, పవిత్ర, అరుణ, సుకన్య,చిట్టెమ్మ, వీణ, రాజి, శాంతి, లక్ష్మి, భువనేశ్వరి, కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏర్పేడు మండలంలో జనసేన సభ్యత్వ నమోదు!



శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

ఏర్పేడు మండలంలోని చెల్లూరుపంచాయతీలో ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి వినూత కోట సారథ్యంలో కార్యకర్తలతో కలసి క్రియాశీల సభ్యత్వ నమోదు చేపట్టారు.అలాగే ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్ని దోచుకుంటున్న అంశాలను వివరిస్తూ ఒరైతులను నిట్టనిలువునా ముంచిన ఘనత ప్రభుత్వానికే దక్కిందని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఏర్పేడు మండల పార్టీ అధ్యక్షుడు కిరణ్‌కుమార్, దండిరాఘవయ్య, లోకనాథం, ఉదయ్,నితిష్, చందూ చౌదరి, భాను, వెంకటరమణ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన సిబ్బందికి టీ షర్టులు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రబాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా పని చేసే వారికి కొన్ని సంస్థలు, దేవస్థానం వితరణ అందించటం ఆనవాయితి. నిత్యాన్నదాన పథకంలో పని చేస్తున్న సిబ్బందికి తమిళనాడు రాష్ట్రం త్రిపురకు చెందిన జయకుమార్,శ్రీనివాసులు 46 టీ షర్టులు,46 పంచెలు అందించారు.ఈ కార్యక్రమాల్లో ఎసి మల్లికార్జున్ ప్రసాద్,చెంచురత్నం, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సేవ మహాభాగ్యం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

దివ్యాంగుల సేవ మహాభాగ్యమని శ్రీకాళహస్తి పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ విజయకుమూర్ అన్నారు. పట్టణంలోని హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకులు మునీర్‌బాషా ఏర్పాటు చేసిన 134వనెల సహాయ కార్యక్రమాలకు ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు. హెల్పింగ్‌హ్యాండ్స్ అధినేత మునీర్‌బాషా తన సొంత సంపాదనలో కొంత ప్రతినెలా దివ్యాంగులకు అందంజేస్తున్నారు. 134నెలలుగా ఆయన ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమాల్లో ట్రాఫిక్ ఎఎస్ఐ రియాజ్‌బాషా హజర్ 35మంది దివ్యాంగులకు నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమాల్లో గరికపాటిరమేష్‌బాబు, కోళ్ళూరుహరనాథ్‌నాయుడు,బాబాఫరీద్, డిల్లీకుమూర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పట్టణ అధ్యక్షురాలు నియామకం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



పట్టణ బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలుగా బీమవరపు.సుశీలమ్మను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా.ఆనంద్‌కుమూర్ మాట్లాడుతూ పార్టీలో సామాన్య కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీకోసం పాటుపడే వారికి పార్టీలోఅగ్రస్ధానమని ఇది బిజెపి మూలసిద్దాంతం అని వివరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి రాష్ట్ర అధిష్టానం పిలుపు మేరకు చర్యలుతీసుకుంటున్నామని ఆనంద్ తెలిపారు. వాటర్‌హౌస్ కాలనీకి చెందిన ఓ సామాన్య కార్యకర్తకు మహిళా మోర్చా పగ్గాలను అందించామన్నారు. తనకు పదవీభాగ్యం కల్పించిన కోలా.ఆనంద్, గరికపాటిరమేష్, జిల్లా అధ్యక్షులు దయాకర్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు

## యువగళం పాదయాత్రలో బుజ్జి

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



తిరుపతి జిల్లాలో ప్రవేశించిన తెలుగుదేశంపార్టీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ యువగళం పాదయా త్రలో శ్రీకాళహస్తికి చెందిన యువకులు పాల్గొన్నారు. రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు సుబ్రమణ్యం(బుజ్జి) తన అనుచరులతో పాల్గొన్నారు. వారికి లోకేష్ దిశ దెశ సూచిస్తూ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా, కష్టాలు, నష్టాలు కలిగించినా పాదయాత్రను పూర్తిచేస్తామని యువకులకు లోకేష్ సూచించారు. పాదయాత్రలో బుజ్జితోపాటు మాజీ కౌన్సిలర్ బీమాలమునిక్రిష్ణయ్య పాల్గొన్నారు.

## రోటరీ అసిస్టెంట్ గవర్నర్‌గా ఉష

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



రోటరీక్లబ్ అసిస్టెంట్ గవర్నర్‌గా తెలుగుదేశంపార్టీకి చెందిన చక్రాల.ఉషను నియమిస్తూ రోటరీ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎంతో కాలంగా చక్రాల.ఉష రోటరీక్లబ్‌లో సభ్య రాలిగా ఉంటూ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ సేవలందించారు. మూడు రోజుల పాటు పర్యావరణం విద్య సామాజిక సేవతోపాటు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఆదివారం రోటరీక్లబ్‌గర్నర్‌లు సహాయగవర్నర్లు నియమించారు. 125మంది సభ్యులుగల కమిటీలోఉషోదయ ఫౌండేషన్‌వ్యవస్ధాపకులు చక్రాల.ఉషకు అవకాశం దక్కింది. ఈసందర్భంగా ఉషను పలువురు అభినందించారు.

## క్రికెట్ టోర్నీలో విజేతలకు బహుమతులు అందజేత

నగరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:



నగరి రూరల్ మండలం తెరణి, మూలనత్తంలో ఎంఎన్ఎం బాయ్స్ ఆధ్వర్యంలో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో గెలుపొందిన జట్లకు నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఇరు జట్లు పాల్గొన్నారు.

## పబ్లిక్ ప్రదేశాల్లో ఫ్లెక్సీలు, బ్యానర్లు కట్టరాదు

కేవీబీ పురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సందర్భంగా మండల తహసీల్దార్ ఆదేశాల మేరకు పబ్లిక్ ప్రదేశాల్ల కాని, భవనాలపైన కాని ఫ్లెక్సీలు, బ్యానర్లు పార్టీకి సంబంధించిన రాజకీయ నాయకుల విగ్రహాలు ఉంటే వాటికి ముసుగులు కట్టాలని తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ సందర్భంగా సభలు, సమావేశాలు నిర్వహించకూడదని, పార్టీ నాయకుల వాహనాల్లో వెళ్లేటప్పుడు 5 మందికిపైగా వెళ్ళకూడదని, పార్టీ సమావేశాలకు హాజరు కావాలంటే పర్మిషన్ తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐ సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను విరుద్ధంగా చేస్తే వారిపై పోలీసులు తప్పని సరిగా కేసులు పెట్టి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఏఎస్ఐ లోకనాథం, స్టేషన్ పోలీసులు కలాం, గంగాధరం, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

పిచ్చాటూరు, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



పిచ్చాటూరు మండలంలో మృతుల కుటుంబాలను ఆదివారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పరామర్శించారు. పిచ్చాటూరు మండలం అడవి కొడియంబేడు గ్రామంలో వైసిపి కార్యకర్త మురుగన్ తల్లి మునెమ్మ, రజానగరం హరిజనవాడలో మరణించిన వైసిపి కార్యకర్త చంద్రబాబు తల్లి మునియమ్మ, శివగిరిలో మృతి చెందిన సర్పంచ్ అత్త చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మురుగునీటిని రోడ్లపై వదిలేస్తున్నారు

విజయపురం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



మండలంలోని చిన్న జంబాడ వద్ద ప్రైవేటు కర్మాగారం నుంచి విడుదలవుతున్న హానికరమైన మురుగునీటిని రోడ్లపైకి వదిలేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వారంలో ఒకటి, రెండు సార్లు రోడ్లపైకి మురుగునీటిని వదులుతుండడం వల్ల రోడ్డుకిరువైపులా బురదమయమవుతోందని తెలిపారు. రోడ్లపై నిలిచిపోతున్న మురుగునీరు దుర్వాసన వెదజల్లుతుండడం వల్ల పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని గ్రామస్తులు వాపోయారు. కర్మాగారం నుంచి నీటిని శుద్ధి చేసి విడిచిపెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉభయదారులకు వ్యక్తిగత ఆహ్వానాలు

శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంబంధించిన ఉత్సవాలకు ఉభయదారులుగా ఉన్న వారికి వ్యక్తిగత ఆహ్వానాలు అందించారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలోని ఉభయదారులకు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు దేవస్థానం ఉద్యోగులు వెళ్ళి ఆహ్వాన పత్రికలు అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో గాజుల సత్యనారాయణ, బోయకులస్థుల వారి సంఘం,బయ్యానాగమ్మ,పసల రమణయ్య,జూలుగంటి సుబ్బారావుపేట జనార్ధన్,సి.సత్యనారాయణ,కె.దయానందగుప్తా, టియస్ రాముగుప్తా,చంద్రశేఖర్ గుప్తా,కైకాల వారి సంఘం సభ్యులకు ఆహ్వానాలు అందించారు.

## బైరవ కాలనీ ఎస్టీ కాలనీలో సాయంత్రం బడులు

శ్రీకాళహస్తి రూరల్,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తి మండలం భైరవ గిరిజన కాలనీలో యువనేస్తం సారథ్యంలో సాయంత్రం బడులను ప్రారంభించారు. యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షుడు మునిశేఖర్ సామాజిక కార్యక్రమాలను నిర్వహించారు.గ్రామాల్లోని గిరిజన కాలనీల్లో యువ నేస్తం చిన్నారులకు అక్షరాలు నేర్పటానికి కృషి చేస్తున్నారు.ఈ నేపథ్యంలో ఆదివారం మండలంలోని వేడాం పంచాయతీలోని భైరవ గిరిజన కాలనీలో చిన్నారులకు సాయంత్రం పూట బడులు నిర్వహించి చిన్నారులకు సహాయం అందించటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.కార్యదర్శి జస్వంత్, వినోద్,నాగమణి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రైత సిద్దాంత ఆధ్మాత్మిక గ్రంథాలు పంపిణీ



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తిలోని ఎస్‌డికె నగర్‌లోని అమరావతివీధి, సాయిరాం వీధి, వినాయక వీధిలో హిందూ జ్ఞాన ధర్మప్రచారంలో భాగంగా త్రైత సిద్దాంత ఆధ్మాత్మిక గ్రంధాలను పంపిణి చేసారు. ఆచార్య ప్రభోధానంద యోగీశ్వరుల వారు త్రైత సిద్దాంతన్ని ప్రతిపాదించి రచించినటువంటి 100 ఆధ్మాత్మిక గ్రంథములను పరిచయం కార్యక్రమాల్లో భాగంగా ప్రతి ఒక్కరుభగవద్గీత పఠనం చేయాలని పాప పుణ్యాల మూలలను తెలుసుకోవాలని గీతా ప్రచారం చేయటం జరిగింది.ఈ కార్యక్రమాల్లో శ్రీకాళహస్తి కమిటి అధ్యక్షులు చింత సుబ్రమణ్యం, సురేష్‌యాదవ్, లీలా సాయి యాదవ్, వెంకటలక్ష్మీ, సుధ, అమరావతి,జయసుధ పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణానికి "చేగు ప్రశాంత్" వితరణ

**వస్తు రూపేణా మరిన్ని కానుకలు "చేగు లక్ష్మీనారాయణ"**

చంద్రగిరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

చంద్రగిరి గ్రామదేవత శ్రీమూలస్థాన ఎల్లమ్మ వారి ఆలయ పునర్నిర్మాణానికి రాయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అధినేత చేగు ప్రశాంత్ గుప్తా తనవంతు ఆర్థిక సహకారం అందించారు. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం చేగు గ్రూపు సంస్థల అధినేత చేగు లక్ష్మీనారాయణ గుప్తా ఆధ్వర్యంలో టీమ్ చేగు బృందం ఆలయ చైర్మన్ యారాశి చంద్రశేఖర్ రెడ్డికి రూ.1,01,116/-లు చెక్‌ను



అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ సమయంలో తాము వస్తు రూపేణా మరిన్ని కానుకలు అందించడానికి సిద్ధంగా వున్నట్లు తెలిపారు. ఆలయ అర్చకులు వీరికి అమ్మవారి దర్శన ఏర్పాట్లు గావించి, తీర్ధప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో టీమ్ చేగు బృందం యు. గురుమూర్తి రెడ్డి,ఏ.ఆదినారాయణ రెడ్డి, జనార్దన్ రెడ్డి, కె.సురేష్ రెడ్డి, సిరిపిరెడ్డి సురేష్ రెడ్డి, పచ్చర్ల పురుషోత్తం, దినేష్ రెడ్డి, విష్ణు, పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## ప్రజలకు ఉపయోగకరంగా సేవా కార్యక్రమాలు

-జెసిఐ ఉచిత వైద్యశిబిరంలో సభ్యులు

తిరుపతినగరం,ఫిబ్రవరి 12ప్రభాతవార్త:



ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని వారికి అవసరమైన సేవా కార్యక్రమాలు చేపట్టే దిశగా జెసిఐ పనిచేస్తుందని జెసిఐ మహిళ విభాగం అధ్యక్షురాలు గౌతమి, కార్యదర్శి కె.శ్రీదేవి తెలిపారు. జెసిఐ ఆధ్వర్యంలో రామసముద్రం ఎంపిపి పాఠశాలలో ఉచిత మెగా వైద్యశిబిరం జరిగింది. పేదలకు, నిరుపేదలకు అన్ని రకాల జబ్బులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందించారు. వైద్యులు డాక్టర్ శ్రవణ్‌కృష్ణారెడ్డి, డాక్టర్ హర్షితారెడ్డి, డాక్టర్ నీరజ, డాక్టర్ రాజ్‌యశ్వంత్, డాక్టర్ చందన రోగులను పరీక్షించి ఆయా వ్యాధులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెసిఐ మహిళ విభాగం సభ్యులు అవసరమైన సహకారం అందించారు.

## స్వర్ణముఖి నదిపై 56 కోట్లతో డ్యాం నిర్మిస్తాం - ఎమ్మెల్యే

రేణిగుంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:



స్వర్ణముఖి నది నీటిని వృథా కానివ్వకుండా నదిపై 56 కోట్ల రూపాయల వ్యయంతో డ్యాం నిర్మిస్తామని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. రేణిగుంట మండలం గాజులమండ్యంలో ఆదివారం శివానంద ధామం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణముఖి నదిలోని ఒక్క నీటి బొట్టును కూడా వృథా కానివ్వకుండా 56 కోట్ల వ్యయంతో డ్యాం నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే శ్రీకాళహస్తి పట్టణంలో దాదాపు 14 కోట్లు వెచ్చించి భూగర్భ విద్యుత్ లైన్లను నిర్మించామన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ లోకేష్ అందరిని ఏకవచనంతో సంబోధించడానికి తప్పుపట్టారు. లోకేష్ పాదయాత్ర తిట్లయాత్రగా మారిందన్నారు. నిజమైన పాదయాత్ర అంటే జగన్మోహన్‌రెడ్డి చేసిందే అన్నారు. లోకేష్ పాదయాత్రను సెవెన్ స్టార్ పాదయాత్రగా అభివర్ణించారు. ఉనికిని కాపాడుకోవడానికి పాదయాత్ర చేస్తున్నారన్నారు. లోకేష్ ఎమ్మెల్యేకు తక్కువ, ఉరికి ఎక్కువ అన్నారు. ఆయనకు వార్డు మెంబరు స్థాయి కూడా లేదన్నారు. గాజులమండ్యం సర్పంచ్ గంగారి రమేష్, వైసీపీ నేతలు జువ్వల దయాకర్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, అబ్దుల్‌ఖాదిర్ తదితరులు ఎమ్మెల్యేతో ఉన్నారు.

## ఆరోగ్యక్రమశిక్షణతో మెరుగైన సమాజం

-జీవనశైలి మార్చుకోకుంటే క్యాన్సర్ ప్రమాదం :సదస్సులో డాక్టర్లు

తిరుపతి,ఫిబ్రవరి 12ప్రభాతవార్త:



జీవితంలో ప్రతి మనిషికి క్రమశిక్షణ అంతర్భాగం కావాలని, తద్వారా ఆరోగ్యకరమైన మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని హైదరాబాద్‌కు చెందిన నిమ్స్ చీఫ్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్టు డాక్టర్ శ్రీభూషణ్‌రాజు తెలిపారు. జీవనశైలి మార్చుకోకపోతే రాబోయే కొన్నేళ్ళలో దేశం క్యాన్సర్ ముప్పును ఎదుర్కోక తప్పదని ఇతర వైద్యులు హెచ్చరించారు. టిటిడి ఉద్యోగులకు జీవనశైలి రుగ్మతలపై మూడురోజుల అవగాహన కార్యక్రమంలో రెండవరోజు ఆదివారం డయాబెటీస్ వ్యాధిని నిశ్శబ్ధ సునామీగా అభివర్ణించారు. 30ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరూ డయాబెటీస్ పరీక్షలుచేయించుకోవాలని సూచించారు. ఎస్వీ ఆయుర్వేద ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రేణుదీక్షిత్,డాక్టర్ సుభాషిణి, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, స్విమ్స్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వనజాక్షమ్మ, శ్వేత సంచాలకురాలు ప్రశాంతి,డిప్యూటీ ఇఒలు గుణభూషణ్‌రెడ్డి, గోవిందరాజన్, ఆనందరాజు,డిఎఫ్ఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. డాక్టర్ జగదేకప్రతాప్ పలు యోగాసనాలు, ముద్రలు వేసి చూపారు.

## వడ్డెర సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా అమర్నాథ్,శ్రీరాములు

తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:



వడ్డెర సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా తిరుపతికి చెందిన తురక అమర్నాథ్,కోనంగి శ్రీరాములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం స్థానిక ఎన్టీఆర్ మహిళా ప్రాంగణం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వేముల సుబ్బారావు అధ్యక్షతన తిరుపతి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల వడ్డెర నాయకుల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలోని వడ్డెర సామాజిక వర్గాన్ని ఐకమత్యం చేసే కోణంలో ఏ ఒక్క కుటుంబానికి అన్యాయం జరిగినా వారికి న్యాయం జరిగేలా తాము అండగా ఉంటామన్నారు.తమ కులానికి అందాల్సిన సామాజిక హక్కులైన వృత్తి పరంగా,విద్య,ఉద్యోగ తదితర అంశాలపై నిరంతరం సైనికుల్లాగా పోరాటం చేసేందుకు నియోజకవర్గానికి 10 మందికి తగ్గకుండా 78 మందితో కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో అన్ని రాజకీయ పార్టీలు తమ వడ్డెర కులం వైపు దృష్టి మరల్చే విధంగా చూస్తామన్నారు.

## ప్రార్థించే పెదవులకన్నా..సాయమందించే చేతులు మిన్న!

-గ్లోబల్ రీచ్ ఫౌండేషన్ అధ్యక్షుడు డా॥రమేష్‌నాథ్ లింగుట్ల

తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:



ప్రార్థించే పెదవులకన్నా..ఆపదలో ఉన్న ఎదుటివారికి సాయమందించే చేతులు మిన్న అని గ్లోబల్ రీచ్ ఫౌండేషన్ అధ్యక్షుడు డా॥రమేష్‌నాథ్ లింగుట్ల తెలిపారు.ఆదివారం ఉదయం 8 గంటలకు టర్కీ,సిరియా భూకంప బాధితుల సహాయార్థం ప్రజలకు అవగాహన కల్పించడానికి రోటరీ క్లబ్,లయన్స్‌క్లబ్, జేసిఐ,అలాగే మరికొన్ని స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో స్థానిక భవానీనగర్‌లోని ఘంటసాల విగ్రహం నుండి గాంధీరోడ్డులోని నాలుగుకాళ్ల మండపం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా డా॥రమేషనాథ్ మాట్లాడుతూ టర్కీ దేశం భూకంప బారినపడి 20 వేలకు పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోవడం,లక్షలాది మంది గాయాలపాలు కావడం జరిగంఇదని ఆవేదన వ్యక్తంచేశారు.అలాంటి వారికి తమవంతు సహాయమందించాలనే ఉద్దేశ్యంతో అన్ని అంతర్జాతీయ సేవా సంస్థలు ఒక్క తాటిపైకి వచ్చి కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు చలపతిరావు,లయన్స్ క్లబ్ ఆఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్,జేసిఐ అధ్యక్షుడు గుణశేఖర్,సునీల్ భాస్కర్,సోమయ్య,ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మంజునాథ్,రోటరీ క్లబ్ కార్యదర్శి రాజు,హేమసుందర్,నామా రాజేష్,పైడి అంకయ్య,జయరాంనాయుడు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ దత్త గ్రామాలలో ప్రత్యేక శిబిరం

తిరుపతి (విద్య), ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ బ్యూరో యూనిట్ 7, 11 దత్త గ్రామాలైనా కుంట్రపాకం, నాగూర్ కాలనీ నందు ఫిబ్రవరి 12 నుంచి 18 వరకు జరుగనున్న ప్రత్యేక శిబిరం కోసం వాలంటీర్లు ఐనా అర్ధశాస్త్రం, లా విద్యార్థులకు మొదటి రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డా.ఎస్. మాధరి, పరదేశి అసోసియేషన్ ప్రొఫెసర్, న్యాయ విభాగాధిపతి విచ్చేసి వాలంటీర్‌లకు ప్రత్యేక శిబిరం యొక్క ప్రాముఖ్యత, విద్యార్థుల పాత్ర, అక్కడ నిర్వహించాల్సిన కార్యక్రమాలపై వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డా. పి. మాధవి, డా.ఎం పద్మావతి, వాలంటీర్‌లకు జరగబోయే ప్రత్యేక శిబిరం కార్య ప్రణాళిక గురించి వివరించారు.

## విశ్వం స్కూల్‌లో ఘనంగా తైక్వాండో చాంఫియన్‌షిప్ పోటీలు

తిరుపతి క్రీడా, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త



తిరుపతి జీవకోనలోని విశ్వం హై స్కూల్ మైదానంలో తిరుపతి జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రథమ ఓపెన్ సౌత్ జోన్ తైక్వాండ్ ఛాంపియన్షిప్ టెంపుల్ ఆఫ్ తైక్వాండ్ భారత్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాలుగు రాష్ట్రాల నుంచి 500 మంది తైక్వాండో విద్యార్థులు పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచారు. గెలుపొందిన క్రీడాకారులకు, వారి కోచ్‌లకు సర్టిఫికెట్లు, మెడల్స్‌ను ముఖ్య అతిధులు ప్రధానం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తిరుపతి శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి, తిరుపతి మేయర్ డాక్టర్ బి. శిరీష, తిరుపతి జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ సి. గురవా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె. బాబు, విశ్వం విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్. విశ్వ చందన్ రెడ్డి, తిరుపతి జిల్లా తైక్వాండో సెక్రెటరీ పి. విజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీలు ఎం.లోకాభిరాం, ఎస్. సినీ మహుమద్, ట్రెజరర్ బివి యుగంధర్ రెడ్డి, టెంపుల్ ఆఫ్ తైక్వాండో భారత్ అధ్యక్షురాలు పి. గీత, ట్రెజరర్ ఎం. సునీత, జి. దేవ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు స్థలాలు వెదుకులాట!

### -కార్యక్రమం విజయవంతానికి ప్రాకులాట



తిరుపతి,ఫిబ్రవరి 12ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని, పార్టీని బలోపేతం చేసేదిశగా టిడిపి యువనేత,జాతీయ కార్యదర్శి నారాలోకేశ్ చేపట్టిన పాదయాత్ర మంగళవారం తిరుపతి జిల్లాకు చేరుకోనుంది. జిల్లాలో ఈ పాదయాత్ర విజయవంతం చేయడానికి టిడిపి నేతలు ప్రాకులాట పడుతున్నారు. ఇందులో భాగంగా తిరుపతి నియోజకవర్గంలో లోకేష్ పాదయాత్రలో సభలు నిర్వహించేందుకు అనుకూలంగా స్థలాలను ఎంపిక చేసే పనిలో ఆదివారం ఉదయం టిడిపి నేతలు తలమునకలయ్యారు. టిడిపి నేతలు సుగుణమ్మ,నరసింహయాదవ్, డాక్టర్ బిఎల్ సంజయ్, సూరాసుధాకర్‌రెడ్డి, ఆర్‌సి మునికృష్ణ, వట్టికుంట శంకరనారాయణ, దంపూరి భాస్కర్‌యాదవ్, మహేష్‌యాదవ్,మునిశేఖర్‌రాయల్ తదితరులు కలసి నగర శివార్లలోని తిమ్మినాయుడుపాళ్యం, ఆటోనగర్, లీలామహల్, మంగళం,జీవకోన ప్రాంతాల్లో సభకు అనువైన స్థలం చూశారు. అలాగే కపిలతీర్థం వద్దఉన్న టిడిపి పార్టీ కార్యాలయాన్ని అనువుగా మార్చేందుకు చూశారు. అయితే ఇంతకీ ఎన్నిచోట్ల సభలు పెట్టాలి, ఎంతదూరం ఎక్కడ నుంచి ఎక్కడకు పాదయాత్ర చేపట్టాలి అనే తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఏది ఏమైనా తిరుపతి జిల్లాలో మొదలుకానున్న లోకేశ్ పాదయాత్రను విజయవంతం చేయడంలో నేతలు తలమునకలయ్యారు.

## తలకోన సిద్దేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ మృతి

యర్రావారిపాలెం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



కోడి ఉమామహేశ్వరరెడ్డి (ఫైల్‌ఫోటో)

రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రమైన తలకోన సిద్దేశ్వరస్వామి వారి దేవస్థానం చైర్మెన్ కోడి ఉమామహేశ్వరరెడ్డి ఆదివారం మృతి చెందారు. ఆయన గత కొంత కాలంగా తిరుపతి స్విమ్స్‌లో అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్నారు. చికిత్స పొందుతూ మధ్యాహ్నం మృతి చెందగా చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఆయన మృతికి తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. ఇటీవల కాలంలో వైకాపాలో చురుగ్గా పనిచేస్తుండటంతో ఆయనకు తలకోన సిద్దేశ్వరస్వామి దేవ స్థానం చైర్మెన్‌గా నియమించారు. పూర్తి కాలంలో పదవి అనుభవించకనే ఆయన మృతి చెందారు. వైకాపా నాయకులు పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఆయన అంత్యక్రియలు సోమవారం మధ్యాహ్నం ఆయన స్వగ్రామం ఎల్లమంద నిర్వహించనున్నారు.

## ఘనంగా శ్రీపెద్దపల్లి గంగమ్మ శికారోత్సవం

కుప్పం, ఫిబ్రవరి 12ప్రభాతవార్త



కుప్పం కొత్తపేటలో వెలసిన శ్రీ పెద్దపల్లి గంగమాంబ అమ్మవారి శికారోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏటా జరిగే అమ్మవారి జాతరకు ముందు శికారోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈసందర్బంగా అమ్మవారికి విశేషాలంకరణ చేసి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. కార్యక్రమం లో ఆలయ కమిటీ బృందం, పూజారులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన రామచంద్రయాదవ్

పుంగనూరు,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :



పట్టణంలోని నానాసాహెబ్‌పేటలోని జోగిండ్ల వద్ద అక్రమనివాసాలను కూల్చివేసిన సంఘటనా స్థలాన్ని పారిశ్రామికవేత్త రామచంద్రయాదవ్ ఆదివారం ఉదయం పరిశీలించారు. ఆయన బాధితులను పరామర్శించి వారికి అండగా ఉంటామన్నారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ అధికారులు ఈ సంఘటనకు ఎందుకు పాల్పడ్డారో వివరించాలన్నారు. ఈమేరకు ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదుచేశామని, దీర్ఘకాలంగా నివాసముంటున్నప్పటికీ వారికి కనీసం సమయం కూడా ఇవ్వకుండా కూల్చివేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అయితే,బాధితులకు అండగా నిలవాడినికి వచ్చిన దేశం నాయకులను అరెస్టుచేయడం ఏకపక్ష నిర్ణయమన్నారు. బాధితుల తరఫున పోరాడడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ఈ సంఘటనకు బాధ్యలను తప్పక ఉన్నత న్యాయస్థానాల వద్దకు వచ్చేలా చర్యలుతీసుకుంటామన్నారు. బాధిత కుటుంబాలకు రూ.పదివేల వంతున ఆర్థిక సాయాన్ని అందించారు. కార్యక్రమంలో ఆయన వెంట చనకంటి సాంబమూర్తితో పాటూ ఆయన అనుచరులు పాల్గొన్నారు.

## గణనాధుని సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

కాణిపాకం, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబసమేతంగా ఆదివారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయక స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఛైర్మన్, ఎ.మోహన్‌రెడ్డి, ఈఓ వెంకటేశు, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగో పురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం వారు స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు.

## మండలి ఎన్నికల దృష్ట్యా డయల్ యువర్ కమిషనర్, స్పందన రద్దు

### కమిషనర్ అనుపమ అంజలి

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:



ఆంధ్రప్రదేశ్ శాసన మండలికి జరగనున్న ఎన్నికలు దృష్ట్యా మార్చి 22 వరకు ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న డయల్ యువర్ కమిషనర్, అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని తిరుపతి మున్సిపల్ కమిషనర్ అనుపమ అంజలి తెలిపారు. అనంతరం డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమం మార్చి 27 సోమవారం నుండి యధావిధిగా నిర్వహించడం జరుగుతుందన్నారు.

## గుండెపోటుతో హెడ్‌కానిస్టేబుల్ మృతి

ఓజిలి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ఓజిలి పోలీసుస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎస్‌కె రఫీ ఆదివారం ఉదయం గుండెపోటుతో ఆకస్మికంగా మృతిచెందారు. నాయుడుపేట ట్రెజరీ పక్క వీధిలో నివాసం ఉంటున్న ఎస్‌కె రఫీ మృతితో సహచర పోలీసులు, అధికారులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ నేపథ్యంలో సాయంత్రం 4 గంటలకు స్వగృహం నుంచి అంత్యక్రియలు నిర్వహించారు. పోలీసు లాంఛనాల నడుమ అంత్యక్రియలు జరిగాయి. నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, నాయుడుపేట టౌన్ సీఐ ప్రభాకర్, ఓజిలి ఎస్ఐ డి.ఆదిలక్ష్మి, పోలీసు సిబ్బంది నివాళి అర్పించారు.

## ఉత్సాహంగా టిటిడి ఉద్యోగుల క్రీడలు



తిరుపతి,ఫిబ్రవరి 12ప్రభాతవార్త: తిరుపతిలో జరుగుతున్న టిటిడి ఉద్యోగుల క్రీడా పోటీలు ఆదివారం ఉత్సాహంగా సాగాయి. పలువురు మహిళ ఉద్యోగినులు పాల్గొని ఫుట్‌బాల్, త్రోబాల్ ఆటలతో ఉత్సాహంగా గడిపారు.

### నేటి నుంచి బ్రహ్మోత్సవాల్లో

# పంచమూర్తుల ప్రదర్శనలు

(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)

శ్రీకాళహస్తిలో శివరాత్రి బ్రహ్మోత్సవాలంటే ఎంతో సంబరం. చుట్టుపక్కల జనానికి పండగ వాతావరణం. ఈ ప్రాంతాల్లో శివరాత్రి అంటే 'తిరునాళ్ళు' అని నేటికీ చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజలు వ్యాఖ్యానించటం ప్రత్యేకం.ఇక ఉత్సవాల్లో ప్రతి రోజూ ఉదయం సాయంత్రం జరిగే ఉత్సవాలను భక్తులు విశేషంగా చూస్తారు. స్వామి అమ్మవార్లను రెండు వేళల్లో దర్శించుకునే భాగ్యం కల్గిందని సంబరపడతారు. అయితే ఈ ఉత్సవాల్లో కూడా ప్రత్యేకత ఉంది.ఉత్సవాల్లో ప్రతిరోజూ పంచమూర్తుల ప్రదర్శనలుంటాయి. ఇదో ప్రత్యేకా కర్షణగా కనబడు తోంది. ఉత్సవాల సందర్భంగా పగలు ఒక వాహనంపై రాత్రి బంగారు వాహనాలపై ఊరేగించటం మరో ఆనవాయితి. ఇక సాధారణంగా ఉత్సవాల్లో స్వామి అమ్మవార్లను నాలుగుమాడా వీధుల్లో మాత్రం ఊరేగించటం జరుగుతోంది. కాని శివరాత్రి బ్రహ్మోత్సవాలంటే పంచ మూర్తుల్లో ఓ ఆకర్షణ కాగా 13రోజుల పాటు స్వామి అమ్మవార్లు సినిమా వీధి, బాబూ అగ్రహారాల్లో ఊరేగించటం మరో విశేషం. ఇక్కడ నారద పుష్కరిణి ఉంది. దీనినే బాబూ అగ్రహారం కోనేరు అంటారు. దీని చుట్టూ స్వామి అమ్మవార్లు ప్రదక్షిణగా సాగుతారు.రెండువేళల్లో స్వామి అమ్మవార్లను దర్శించుకోవటం పూర్వ జన్మ సుకృతం అని పట్టణ ప్రజలు భావిస్తారు.అలాగే దేవస్థానం కూడా ఈ ఉత్సవాలను ఎంతో పకడ్బందీగా నిర్వహిస్తారు.పగలు సాదసీదాగా దర్శనమిచ్చే స్వామి అమ్మవార్లు రాత్రి వేళ ఉత్సవాల్లో ఎంతో చక్కగా ముస్తాబు కల్పించే వాయిద్యాలతో సాగుతారు.

**పంచమూర్తులు పైలట్ ఎస్కార్టులుః-**

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఊరేగింపు సందర్భంగా పంచమూర్తుల ప్రదర్శన నేటి మన నాయకులు.విఐపిలు వచ్చే టప్పుడు భద్రత ఎలా ఉంటుందో అలాగే గోచరిస్తోంది.ముందు జెండాలు వెళుతుంటాయి. అంటే స్వామి అమ్మవార్లు వస్తున్నారనే సంకేతం.తరువాత ఏనుగు వెళుతుంటుంది.



పంచమూర్తుల ప్రదర్శనలు (ఫైల్ ఫోటో)

నాటి రాచరిక వ్యవస్థకు నిదర్శనంగా చెప్పవచ్చు.మొదటి ఎస్కార్ట్‌గా వినాయకుడు ఎలుకపై వెళుతుండగా రెండవ ఎస్కార్ట్‌గా వల్లిదేవ సేన సమేత సుబ్రమణ్యం స్వామి వెళుతుంటారు.తరువాత స్వామి వారు సోమాస్కందమూర్తిగా నిర్ణీత వాహనంపై వెళుతుండగా అమ్మవారు పక్కనే మరో వాహనంలోవెళుతుంటారు. వారికి సెక్యూరిటీగా వెనుక భక్తుకన్నప్ప, చండీకేశ్వరులు వెళుతుంటారు. దీన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే నేడు కాదు ఆనాడే సాక్షాత్తు ముల్లోకాలను ఏలే ముక్కంటీశుడే భద్రతకు సంబంధించి ఎంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసుకున్నాడని చెప్పవచ్చు.

## పూజల్లో అగ్రతాంబూలం -అభివృద్దిలో ఆగ్రపీఠం

(ప్రభాతవార్త: శ్రీకాళహస్తి)

పూజల్లో భక్తకన్నప్పకు అగ్రతాంబూలం.అభివృద్దిలో అగ్రపీఠం భక్తకన్నప్ప కొండకు ఇచ్చారు.పురాతన కాలం నాటి చిన్నపాటి ఆలయంతో సతమతమయ్యే వారు. ప్రస్తుతం భక్తకన్నప్ప కొండపై కొత్తగా ఆలయం నిర్మించారు. అలాగే ఇక్కడ సుమారు 40 అడుగుల ఎత్తు పార్వతీ పరమేశ్వరుల విగ్రహాలను ఏర్పాటు చేసారు. భక్తకన్నప్పకు బంగారుతాపటం ధ్వజస్థంభం ఏర్పాటు చేసారు. భక్తకన్నప్ప కొండను సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దారు.ఈ ఆలయంలో ఉత్సవాల నిర్వహణకు సిద్ధం చేసారు. శ్రీకాళహస్తి అంటే ఏ భక్తునికి అయినా మూడు మూగజీవాలతో పాటు మొదట గుర్తొచ్చేది భక్తకన్నప్ప.తన కన్నులను ముక్కంటీశునికి ఇచ్చి మోక్షం పొందిన ఓ వేటగాని వృతాంతం ఎవరికైనా గుర్తుకొస్తుంది. ఇక్కడి ఆలయంలో నిర్వహించే పూజల్లో అగ్రతాంబూలం కైలాసనాధుడు తన భక్తుడైనా తిన్నడికి ఇచ్చాడు.తాను కొండ కింద వెలసి తన భక్తుడు భక్తన్నప్పకు కైలాసగిరి పర్వతపంక్తుల్లో శిఖరాగ్రంలో అవకాశం కల్పించాడు.దీనిని బట్టి శివయ్య భక్తులకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నాడో అర్దమవుతుంది. ఆలయంలో వెలసిన మూలవిరాట్టుకు హారతి ఇచ్చిన తరువాత అర్చకులు భక్తకన్నప్ప

### నేడు భక్తకన్నప్ప ధ్వజారోహణం

విగ్రహాన్ని చూపుతారు.దీనిని బట్టి కూడా భక్తకన్నప్ప ప్రాధాన్యత అర్దమవుతుంది.అంతేకాక శ్రీకాళహస్తిలో ప్రస్తుతం ఉన్న ప్రసన్నవరదరాజస్వామి ఆలయం పూర్వం భక్తకన్నప్ప ఆలయమని చెబుతారు.శ్రీకాళహస్తిని పరిపాలించిన రాజులు 'వైష్ణవాభిమానులు' కావటంతో వారు నివాసముండే రాజభవనాలకు సమీప ంలో రాణులు వెళ్ళటానికి అనుకూలంగా ప్రసన్నవరదరాజస్వామి ఆలయాన్ని నిర్మించటానికిగాను ఇక్కడి భక్తకన్నప్ప విగ్రహాన్ని ప్రస్తుతం పూల దుకాణాలవద్ద ఉన్న చోటుకు మార్చినట్లు చెబుతారు.

**నేడు ధ్వజారోహణం:**

ఎంతో పురాణ ప్రసిద్ది చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న 'భక్తకన్నప్ప' ఆలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణంతో అంకురార్పణ చుడతారు.ఇందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు.సోమవారం భక్తకన్నప్ప ధ్వజారోహణం ఏర్పాటు చేశామని ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సభ్యులు, ఆలయాధికారులు వివరించారు.భక్తులు అత్యధిక సంఖ్యలో హాజరౌతారనే అంచనాలతో ఏర్పాట్లను చేపట్టారు.



### శ్రీకాళహస్తీశ్వరాలయంలో

## ఇదేమి బద'లీలలు' స్వామి!



శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

శ్రీకాళహస్తీశ్వరాలయంలో పరిపాలన గందరగోళంగా మారుతుంది.ఏ ఆలయంలోనూ లేని విధంగా ఈ ఆలయంలో వారినికి పది,పదిహేను రోజులకు బదలీలు చేపడుతున్నారు. ఏ సంస్థలో అయినా ఏడాదికో ఆర్నేల్లకో పరిపాలనా సౌలభ్యం కోసం దీర్ఘకాలం తిష్టవేసిన వారిని మార్చటం జరిగేది. అయితే శ్రీకాళహస్తీశ్వరాలయంలో తరచూ బదలీలలతో గందగోళంగా మారింది. గత ఏడాదిగా ఆలయంలో తరచూ బదలీలలను చేపట్టడంతో పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. ఇక్కడి ఆలయంలో రాహుకేతుదోష నివారణ పూజల్లో రాబడి వేదికగా పోటీలు పడుతున్నారు. ఇక ఇక్కడ బదలీలలకు కారణాలంటూ లేదు.క్రమశిక్షణ కారణంగా బదిలీలు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఓ వైపు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానుండగా ఆదివారం బదిలీలు జరగటంతో చర్చనీయాంశంగా మారింది. బదిలీ అయిన వారిలో పిఆర్‌ఓ కార్యాలయంలో పని చేస్తున్న వెంకటస్వామిని లడ్డుపోటుకు బదిలి చేసారు.మరో ఉద్యోగి సురేష్‌రెడ్డిని రాహుకేతుదోష నివారణ పూజల ప్యాకింగ్ టిక్కెట్ కౌంటర్ వద్ద పరిశీలన,కెవి రమణను అన్నదానంలో పని చేస్తుండగా ఆయన్ను గోసంరక్షణ, బస సదుపాయాల పర్యవేక్షణ, రమాదేవిని ఫోన్‌ల కౌంటర్ల పరిశీలన నుంచి పరోక్ష సేవలకు,ఆర్ సుబ్రమణ్యం విరాళాల కౌంటర్ నుంచి పిఆర్‌ఓ కార్యాలయానికి బదిలి చేసారు.దామోదరం డిస్‌ప్యాచ్ నుంచి ఎఓయస్‌కు బదిలి చేసారు. ఏ మునిరాజ స్టేషనరి నుంచి ప్రసాదాల కౌంటర్ ఇన్‌చార్జిగా నియమించారు. ఇందుకుమార్‌రెడ్డి రూ.500ల స్కానింగ్‌నుంచి రూ.750 రాహుకేతుదోష నివారణ మండపానికి, ఏ మునివెంకటేష్ గ్రంధాలయం నుంచి జనరల్ షిఫ్ట్‌కు బదిలి చేసారు. ఏ శివారెడ్డి టిఎంఎస్ నుంచి రూ.500ల రాహుకేతుదోష నివారణ టిక్కెట్లు స్కానింగ్‌కు, కె ఎం దేవిని లైబ్రరి నుంచి పబ్లికేషన్స్ ఇన్‌చార్జిగా నియమించారు.

## రుద్రభూమి అంటే శాశ్వత పడకగది

### - ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి




వేదికపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

రేణిగుంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త: శ్మశానం అంటే రుద్రభూమి అని అది శివైక్యం చెందిన వారికి శాశ్వత పడక గదిగాఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అభివర్ణించారు. రేణిగుంట మండలం గాజులమండ్యం(మాండవ్య మహర్షి పురం)లో అనేక వసతులతో జువ్వల కుటుంబీకులు నిర్మించిన శివానంద ధామాన్ని ఎమ్మెల్యే ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. జీవాగ్రహం సర్కిల్ నుంచి గ్రామానికి చెందిన యువత పెద్ద సంఖ్యలో మోటారు సైకిల్ ర్యాలీ ద్వారా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. మండల వైసీపీ ఇన్‌చార్జి పవిత్రరెడ్డి, ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్ సీఈవో గౌతమి, ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి పూర్ణానంద గిరి స్వామి, ఆశ్రమ నిర్వాహకుడు అమర్‌నాథరెడ్డి, డా. కృష్ణ ప్రశాంతి, మల్లవరం నరేంద్ర రెడ్డి, ముఖ్య అతిథులుగా పాల్గొనగా వీరిని శివానంద ధామం నిర్మాణ నిర్వాహకులు, జువ్వల మోహన్ రామిరెడ్డి, జువ్వల ధనంజయరెడ్డి, జువ్వల దయాకర్‌రెడ్డి, ధనకుమార్‌రెడ్డి, ఎదురేగి ప్రత్యేకంగా స్వాగతం పలికారు. శివానందధామం ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమాలను ప్రారంభించారు. వేదికపై ప్రముఖులందరిని ఉచిత రీతిని సత్కరించారు. మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో రుద్రభూమిని ఏర్పాటు చేయడం హర్షించవలసిన విషయమన్నారు. ఇతర గ్రామాలకు చెందిన ప్రజలు గాజులమండ్యం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రతి గ్రామంలో శ్మశాన వాటికలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. శివుని సంకల్పంతో శివానంద ధామాన్ని నిర్మించిన వారు శివునికి ప్రీతిపాత్రులయ్యారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, జడ్పీటీసీ సంధ్యారాణి, వైస్ ఎంపీపీ సుజాత, గాలజుమండ్యం సర్పంచ్ గంగారి రమేష్, వైసీపీ సీనియర్ నేత నాగ సుబ్రహ్మణ్యంరెడ్డి, రేణిగుంట సర్పంచ్ నాగేషం, తూకివాకం సర్పంచ్ మునిశేఖర్‌రెడ్డి, తారక రామానగర్ వైసీపీ ఇన్‌చార్జి మన్యం శ్రీనివాసులురెడ్డి(ఎన్‌ఆర్) రేణిగుంట పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్, శివానంద ధామం రూపకర్తలు లక్ష్మీనారాయణరెడ్డి, ధరణి, తూకివాకం ఎంపీటీసీ ఆనందరావు, కో-ఆప్షన్ మెంబరు సుభాన్‌రాజా, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రను విజయవంతం చేయండి

### గాలి భానుప్రకాష్

పుత్తూరు, ఫిబ్రవరి 13 ప్రభాతవార్త :



పుత్తూరులో సోమవారం జరగనున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ నగరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాలి భానుప్రకాష్ టిడిపి శ్రేణులను, పార్టీ అభిమానులను ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. నగరి నియోజకవర్గంలోని అయిదు మండలాలతో పాటు నగరి, పుత్తూరు మునిసిపాలిటీల నుంచి భారీ సంఖ్యలో తరలిరావాలన్నారు. రోజురోజుకూ లోకేష్ పాదయాత్రకు ప్రజాదరణ పెరుగుతోందని, టిడిపిని ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. అధికార వైసిపి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను చైతన్యవంతులను చేయాలని క్యాడర్‌కు విజ్ఞప్తి చేశారు. మధ్యాహ్నం చినరాజుకుప్పం వద్ద లోకేష్ బస చేసిన ప్రాంతంలో బహిరంగ సభ వుంటుందని ఆ తర్వాత చిత్తూరు - పుత్తూరు రోడ్డు, అంబేద్కర్ సర్కిల్, ఆర్టీసి బస్టాండ్ మీదుగా పాదయాత్ర కొనసాగుతుందని వివరించారు.

## ఘనంగా కోదండరామస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట

బాలాయపల్లి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:



మండలంలోని నిడిగల్లు గ్రామంలో శ్రీశ్రీశ్రీ కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకం వైభవంగా జరిగింది. వేద పండితులు శాస్త్రోపేతంగా అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పూజలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. విఘ్నేశ్వరపూజ, యంత్రస్థాపితం, ప్రాణ ప్రతిష్ట, కలశస్థాపన ఇంకా పలు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గోమాతకు పూజలు నిర్వహించారు. పెనుశిల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి జనార్ధన్‌రెడ్డిని దేవస్థానం కమిటీ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో శాలువాలతో సన్మానించారు. సర్పంచు గాయత్రి, వైసీపీ నేతలు చెలికం చిరంజీవిరెడ్డి, రంగనాథంలను కమిటీ నిర్వాహకులు సత్కరించారు.

